కరీంనగర్ మా స్వగ్రామం.

అక్కడే మాతాత, ముత్తాతల నాటి స్థిరాస్థి వుంది.

ఉద్యోగరీత్యా నేను హైదరాబాద్‌లో పన్జేస్తున్నా కనీసం నెలకొకసారి కరీంనగర్ వెళ్ళాల్సిన బాధ్యతలు నాపై ఎన్నో వుండేవి. ఓ ప్రక్క మంచాన పడున్న మా తాత, ఆయన సుశ్రూషలు గత మూడు దశాబ్దాలుగా చేస్తూ, గుండ్రంగా, భారీగా వుండి నేటికి ఓ అస్థిపంజరంలా తయారైన మా నాన్నమ్మ క్షేమ సమాచారాలు తెల్సుకోవలసిన బాధ్యత నా మీదుంది.

ఇంతేకాక, కరీంనగర్ పొలిమేరల్లో వున్న సుల్తానాబాద్‌లో మా పొలాలు కౌలుదార్ల వశమై పోకుండా అప్పుడప్పుడు వాళ్ళకి కనబడ్డు, పొలాల గురించి చర్చించాల్సిన బాధ్యత కూడా నన్ను నెలకోసారి తప్పని సరిగా కరీంనగర్ దర్శనభాగ్యానికి నోచుకునేట్టు చేసేది.

కరీంనగర్ జిల్లాకో ప్రత్యేకతుంది.

గత నలభై సంవత్సరాల్లో ఏ జిల్లా కూడా అంత ప్రగతిని సాధించనంతగా కరీంనగర్ జిల్లా దూసుకుపోయింది ప్రగతి పథంలోకి. అంత వరకూ మన రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాలు సస్య శ్యామలత్వానికి నోచుకుని పచ్చటి పైర్లతో కళకళ లాడ్తుంటే, కరీంనగర్ జిల్లా మానేరు కాలువ ప్రత్యేకంతో, ఇటు వ్యవసాయం రంగంలో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్థాపనలతో పారిశ్రామికంగానూ, సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో గనుల నుండి బొగ్గు, ఇతర ఖనిజాల వెలికి తీత కార్యక్రమాల లోనూ దినదిన ప్రవర్థమానమైన రాష్ట్ర పురోభి వృద్ధి లో మొదటి స్థానాన్ని సంపాదించుకుంది.

హైదరాబాద్ నుండి కరీంనగర్ బస్సు నాలుగ్గంటల ప్రయాణం.

బస్సు కరీంనగర్ పొలిమేరలకి చేర్తుంటేనే మనకి లోయర్ మానేరు ప్రాజెక్టు కనబడ్తుంది. వ్యవసాయమే జీవనోపాధిగా వున్న నాకు, మానేరు ప్రాజెక్టుచూడగానే పండిత జవహర్ లాల్ నెహ్రూ ప్రాజెక్టు గురించి అన్న మాటలు నా స్మృతి పథంలో మెలగుతాయి. "టెంపుల్స్ ఆఫ్ మోడర్న్ ఇండియా" నెహ్రూ అన్న మాటలు నాటికి నూరు పాళ్ళు నిజమే. పగలంతా కష్టించి కండలమ్ముకునే రైతన్నకివి దేవాలయాలే మరి.

"కరీంనగర్ నివాసుల జీవన ప్రమాణాలలోవిపరీతమైన మార్పు తెచ్చిన ఈ ప్రగతి నరి ఓ సామాన్య మానవుని మనవతా వాదంలో అతని దృక్పథంలో ఏమన్నా మార్పు తెచ్చిందా?" అన్న ప్రశ్న వుత్పన్నమైనప్పుడు తప్పకుండా నా నలభై సంవత్సరాల కరీంనగర్ అనుబంధం ఓ మార్గ దర్శకంగా అయి తీరుతుంది.

మరి ఆ అనుబంధంలోని అనుభవాలను గనక నెమరు వేసుకుంటే....

దాని పర్యవసానం భేదానికి దారి తీస్తుందా? లేక వుపశమనానికి నాంది పలుకుతుందా?......

1960 వ సంవత్సరంలో...

ఆరోజుల్లో రోజుకి రెండో మూడో బస్సులుండేవి. కరీంనగర్‌కి హైదరాబాద్ నుండి. అవి ప్యాసంజెరు బండ్లు. ఆ ప్రయాణానికి ఏడు గంటలు సాగేది.


ఆ ప్రయాణంలో ప్రయాణికుల్లో అప్పటికప్పుడే ఓ ప్రత్యేకమైన సఖ్యత ఏర్పడేది.

అయితే ఆ సఖ్యతలో ప్రయాణికులందరూ రెండు వర్గాలుగా వుంటుండే వాళ్ళు- హిందువులని, ముస్లిములని. అలాగని వాళ్ళలో మతతత్వం ప్రజ్వరిల్లిందని కాదు. వారి సఖ్యతకి "మతాన్ని" సాకుగా పెట్టు కునే వాళ్ళు.

నాప్రక్కగా యాధృచ్ఛికంగా కూర్చున్న, ఓ ముస్లిం ని నేను పలకరిస్తే ముభావంగా వుండే ఆ ముస్లిం సోదరుడు నా సీటుకి రెండు వరుసల అవతల కూర్చున్న మరో ముస్లిం సోదరుడు నా సీటుకి రెండు చనువుగా వాత్సల్యంగా మాట్లాడు తుండటం చూసిన నేను కించిత్ బాధ పడే వాడిని. "మనిషి జీవనంలో మతం అనే ముడి మహా గట్టిది కదా-"అని.

అది 1970.....

అప్పుడే, మనరాష్ట్రం కనీ వినీ ఎరుగని ఓ ఉద్యమాన్ని చవి చూసింది. తెలుగు తల్లి ముద్దు బిడ్డలు తెలుగువాడు మాధుర్యాన్ని సమపాళ్ళలో పంచుకోవడం లోపొరపొచ్చాలొచ్చి ఒకరి గొంతులొకరు పట్టుకుని, న



నులిమి వేయ ప్రయత్నాలు జరి ్ర రోజు లవి. అప్పుడు నాబస్సు ప్రయాణం ి సఖ్యత పై మతమన్న ముడికన్నా- ప్రాంతీ ప తత్వ మన్న బంధం మరింత గట్టిగా ం డేది.

నా ప్రక్కగా కూర్చునున్న యిద్దరు తెలుగు తనయులు బద్ద వైరత్వా ్న ప్రద ర్శిస్తూ ప్రయాణం చేసిన రోజులు. ందులో ఒకతనుఆ ప్రాంత మతనైతే, మ ొకతను కొస్తా ప్రాంతమతను. అవి ప్రత్యే తెలం గాణా ఉద్యమం వుధృతంగా వున్న రోజులు.

బస్సులో ప్రయాణం చేస్తున్న నా మన స్సులోఏదో అర్థం కానిఘోష-

మానవ ప్రగతిని వెక్కిరిస్తు న్నట్టుగా గండు పడిన ఆ తెలుగు తనయుల : ్యత......

1980—

మతతత్త్వ . ప్రాంతీయ తత్త్వానికి ఆజ్యం పోస్తున్నట్టుగా వికృతంగా ఈ మాన వుడిలో దాపోటంగా వాకు కవబడ్డది కుల తత్త్వ.

బస ) ప్రయాణంలోసుఖమూ, స్పీడూ తో బాటు - కులాల ప్రసక్తి న నన్నెంతో. చికాకు ప చేది.

"మీ ం రడ్లా?"...


"మీ ం వెలమలా?"

"మీ ం బ్రాహ్మణులా?"

"మీ ం వైశ్యులా?"

ఈ ప్రశ్నలు తరచు వినబడేవినాము ప్పయ్యో ంవత్సరపు ప్రయాణపు అనుభ వాల్లో.


నావొ ంటి పై తేళ్ళూ, జెర్రూలూ ప్రాకుతున్న ట్టయ్యేది. నా ప్రక్క ఖాళీ సీట్లో



కూర్చోబో ాఓ తలపండిన వ్యక్తి- "మీరు కాదు క ా?" అది నా కుల ప్రసక్తి తీసు కొచ్చినవుడునాలోననే ఎంతో కుమలిపోయేను.

"పూజ్య బాపూజీ, పండిత నెహ్రూలు ఆశించిన సున సమాజమేనా-?" అని నాలో నేనే క్రుంగికృశించే వాడిని.

"మానవుడు ఆర్థిక పురోగతితోబాటు, ఆలోచనా సరళిలోగానీ, భావనాలోకంలో గానీ ఏ మాత్రం పురోగమించ లెదుసరి కదా- తిరో గతి .అతివేగంగా పయనిస్తున్నా



డని గ్రహించిన నేను 21వ శతాబ్దం మన నేమని ఆహ్వానిస్తుందో?" అన్న భయంవెల్లు వల భ్రాంతిలి తల ఒగ్గేవాడిని.

1989...

"లాస్ట్ స్ట్రా ఇన ది కేవల్స్ బ్యాక్"...

మానవతా వాదంపై చివరివాటునిఈ మధ్యే నేను నా కరీంనగర్ ప్రయాణంలో చూసేను. చూసి, కళ్ళు ప్రసాదించిన ఆ భగవంతుడిని, జన్మనిచ్చిన నాతల్లిదండ్రులకి. కేవలం ఆలోచనా శక్తి ని ఈ జీవకోటిలో మానవుడికి మాత్రమే ప్రసాదించిన ఆ పర మాత్మడిని నిందించకుండా వుండలేక పోయాను.

ఆలోచనా శక్తితో తన దృక్పధాన్ని, మరింత విశాల పరచుకోవాల్సిన మానవుడు, రోజురోకుకీ మరింతగా సంకుచితుంగా మారడం చూస్తుంటె మనిషికి కూడా ఇతర ప్రాణుల్లాగా ఆలోచనా శక్తిని పోగొడ్తే, ఆ భగవంతుడు ఈమానవాళికేంతో మేలు చేసిన వాడౌతాలు కదా అని వాపోయాను.

1960 లో మతజాడ్యం

1970లో ప్రాంతీయ తత్వం

1980 లో కుల గజ్జి ...

1989 లో కులాల్లో గూడా మరింత విభజన

ఓ పెద్ద కుదుపుతోకరీంనగర్ బస్ స్టాండులోవబస్సాగింది.

నా ఆలోచనలకి బ్రేకు పడింది.

కానీ...ప్రళయానికి అతి చేరురవవొ తున్న మానవుడి ప్రవృత్తికి మాత్రం బ్రేకు ల్లేవు.

సంకుచిత యాత్ర సాగిపోతుంది-

ఓపెద్ద దుర్దిన దర్శనార్థమై ........ ●